GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 316 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 24.05.2025 | పేజీలు : 3

## కేరళకు అన్యాయం: పినరయి విజయన్



**టీ మీడియా, మే 23, తిరువనంతపురం :** మరోసారి కేంద్ర నిధుల పంపకాలపై రగడ మొదలైంది. పన్ను వికేంద్రీకరణలో రాష్ట్రానికి ఉండాల్సిన హక్కును నిరాకరించారని కేరళ సీఎం పినరయి విజయన్ ఆరోపించారు. పన్ను వాటాను న్యాయంగా కేటాయించి ఉంటే.. 2022-23 ఏడాదికి సంబంధించి అదనంగా రూ.2,282 కోట్లు, 2023-24 సంవత్సరానికి రూ.2,071 కోట్లు కేంద్రం నుంచి రావాలని వివరించారు. ఆ రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి దేశంలోనే అన్నిరాష్ట్రాల కంటే 3.7శాతం అధిక ఆదాయాన్ని కేరళ ఇచ్చిందని, కానీ టాక్స్ వికేంద్రీకరణ కారణంగా ఆరెండు ఆర్థిక సంవత్సరాలకు కేంద్రం నుండి కేరళకు వచ్చిన పన్ను వాటా వరుసగా 1.53 శాతం, 1.13 శాతం మాత్రమేనని అన్నారు. కేరళ జనాభా ఆధారంగా రాష్ట్రానికి 2.7శాతం వాటా రావాల్సి వుందని, ఇది అదనపు డిమాండ్ కాదని, కేరళకు రావాల్సిన నిజమైన వాటా అని సీఎం చెప్పారు. 2022-23 ఏడాదికి సంబంధించి అదనంగా రూ.2,282 కోట్లు, 2023-24 సంవత్సారానికి రూ.2,071 కోట్లు రావాలని మీడియా సమావేశంలో సీఎం పినరయి విజయన్ చెప్పారు. అదేవిధంగా ఈ ఏడాది నవంబర్ నాటికి పేదరికం లేని రాష్ట్రంగా కేరళ అవతరించనుందని ఆయన ప్రకటించారు. తిరువనంతపురంలో శుక్రవారం ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ నాలుగవ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందుకు తమ ప్రభుత్వం అవలంభించిన సంక్షేమ పథకాలే కారణమని ఆయన తెలిపారు.

# గగనతలంలో అల్లకల్లోలం

## - ఇండిగో పైలట్ అభ్యర్థనను తిరస్కరించిన పాక్

టి మీడియా, మే 23, ఢిల్లీ : వడగళ్ల వాన కారణంగా దిల్లీ నుంచి శ్రీనగర్?కు వెళ్తున్న ఇండిగో విమానం బుధవారం హఠాత్తుగా కుదుపులకు లోనైంది. ఈ క్రమంలో అల్లకల్లోల్లాన్ని నివారించేందుకు పాకిస్థాన్ గగనతలాన్ని కొంతకాలం ఉపయోగించుకోవడానికి లాహోర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతి కోరారు ఇండిగో పైలట్. కానీ ఆ అభ్యర్థనను పాక్ తిరస్కరించింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) వెల్లడించింది.

### అసలేం జరిగిందంటే?

దిల్లీ నుంచి శ్రీనగర్?కు బుధవారం బయలుదేరిన ఇండిగో 6%ఙ%2142 విమానంలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు సహా 220మందికి పైగా ప్రయాణికులున్నారు. మధ్యలో వడగాళ్ల వాన వల్ల ఒక్కసారిగా విమానం తీవ్ర కుదుపులకు గురయ్యింది. దీంతో ప్రయాణికులు భయాందోళ చెందారు. అరుపులు, కేకలు వేస్తూ గట్టిగా సీట్లను పట్టుకున్నారు. వెంటనే ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్, శ్రీనగర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్?కు సమాచారం అందించారు. దీంతో విమానం సురక్షితంగా ల్యాండ్? అయ్యింది.

### అనుమతించని పాక్

విమానం అమృత్ సర్ మీదుగా వెళ్తున్నప్పుడు పైలట్ అల్లకల్లోలాన్ని గమనించి పాక్ గగనతలం గుండా వెళ్లడానికి లాహోర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతి కోరారు. కానీ లాహోర్ ఏటీసీ ఆ ఆభ్యర్థనను తిరస్కరించిందన డీజీసీఏ తెలిపింది. దీంతో విమానం తన అసలైన మార్గంలోనే ప్రయాణించాల్సి వచ్చిందని పేర్కొంది.

### ఇరుదేశాల గగనతలాలు మూసివేత

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్- పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత్?కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు పాక్ ప్రకటించింది. పాక్ విమానాలకు తమ గగనతనంలో అనుమతించనమని ఇండియా సైతం స్పష్టం చేసింది. దీంతో అత్యవసర పరిస్థితిలో కూడా భారత్?కు చెందిన ఇండిగో విమానాన్ని పాక్ తమ గగనతలంలోకి అనుమతించలేదు.



### స్పందించిన విమాన సంస్థ ఇండిగో

2025 మే 21న దిల్లీ నుంచి శ్రీనగర్?కు వెళ్లే 6ఈ 2142 విమానం ఆకస్మిక వడగళ్ల వానను అధిగమించి శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ల్యాండింగ్ అనంతరం ప్రయాణికులందరినీ పరామర్శించాం. ఎవరికీ గాయాలు అవ్వలేదు. ప్రస్తుతం విమానానికి శ్రీనగర్?లో తనిఖీలు, మరమ్మతులు అవుతున్నాయి. అవసరమైన అనుమతులు వచ్చిన తర్వాత మళ్లీ సేవలు ప్రారంభమవుతాయి." అని ఇండిగో పోస్ట్ చేసింది.దిల్లీ- శ్రీనగర్ వెళ్తున్న ఇండిగో విమానంలో టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓబ్రియన్, నదిముల్ హక్, సాగరిక ఘోష్, మానస్ భూనియా, మమతా ఠాకూర్ ఉన్నారు. విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసిన పైలట్?కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. దాదాపు చావు అంచుల వరకు వెళ్లామని టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ వ్యాఖ్యానించారు. తన జీవితం ముగిసిపోయిందనుకున్నానని పేర్కొన్నారు. విమానంలో ఉన్నవారు భయంతో కేకలు వేస్తూ, ప్రార్థనలు చేశారని చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

## 2018 తర్వాత నీతిఆయోగ్ మీటింగ్‌కు



**టీ మీడియా, మే 23,హైదరాబాద్ బ్యూరో:** దిల్లీలో జరిగే నీతిఅ-యోగ్ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. 2018 తర్వాత రాష్ట్ర సీఎం ఈ భేటీకి హాజరుకానుండగా 2047 నాటికి తెలంగాణ సాధించాలనుకున్న లక్ష్యాలు అందుకు అనుసరించే పాలసీలు, సుపరిపాలన విధానాలపై ప్రత్యేక నివేదిక సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. సీఎం చొరవ వల్లే రాష్ట్రానికి ఐపీఎస్?ల సంఖ్య పెంచడం సహా ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం మంజూరు చేసిందని ప్రభుత్వం వెల్లడించింది.దిల్లీలో శనివారం జరిగే నీతిఅయోగ్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో 'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్' అజెండాతో ఏర్పాటు చేసిన నీతి అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి తెలంగాణ సాధించాలనుకున్న లక్ష్యాలు అందుకు అనుసరించే పాలసీలు, సుపరిపాలన విధానాలు రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం అందించాల్సిన సహకారాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక నివేదిక సమర్పిస్తారు.తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో పెట్టుబడుల సాధన, మౌలిక వసతుల అభివృద్ధికి చేపట్టే చర్యలు వివరిస్తారు. ఐటీ, ఫార్మా, పట్టణీకరణలో భవిష్యత్ కార్యాచరణ, ట్రిపుల్ ఆర్, రేడియల్ రోడ్లు, డ్రైపోర్ట్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీఆర్?లుగా మార్చడం, యువతకు నైపుణ్య శిక్షణకి తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి సమావేశంలో వివరిస్తారు. రాష్ట్రంలో అమలు చేసిన రుణమాఫీ, వరికి బోనస్, సన్న బియ్యం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ కార్యక్రమాలపై వివరిస్తారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తీర్మానం వంటి విషయాలు ప్రస్తావిస్తారు.

### బీఆర్ఎస్ సర్కారు విఫలం

ముఖ్యమంత్రి దిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయని సర్కారు పేర్కొంది. కేంద్రం నుంచి సాధించుకోవాల్సిన అంశాలపై ప్రభుత్వ విజ్ఞప్తులు, సంప్రదింపులు సీఎం దిల్లీ పర్యటనలతో సాకారమవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రవిభజన తర్వాత కేటాయించిన ఐపీఎస్? అధికారులు సరిపోవట్లేదని కేంద్రానికి ముఖ్యమంత్రి పలుమార్లు లేఖలిచ్చినట్లు వివరించింది. రోజురోజుకి పెరుగుతున్న డ్రగ్స్, సైబర్ నేరాలు, పట్టణీకరణ దృష్ట్యా ఐపీఎస్? అధికారుల సేవలు అవసరమని ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రికి వివరించారని తెలిపింది. రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్? అధికారుల పోస్టులు రాబట్టడంలో పదేళ్ల బీఆర్?ఎస్? సర్కారు విఫలమైందని పేర్కొంది. కేంద్రం లేవనెత్తిన సందేహాలపై వివరణ ఇవ్వగా రాష్ట్రానికి అదనంగా 12 ఐపీఎస్ క్యాడర్ పోస్టులు పెంచుతూ నోటిఫికేషన్ జారీ చేసిందని ప్రభుత్వం వివరించింది.

### హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు

హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం కేటాయించిందని తెలిపింది. హైదరాబాద్ భారీగా విస్తరించడం సహా నానాటికీ కాలుష్యం పెరుగుతున్నందున పీఎంఈ-డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ వాహనాలు కేటాయించాలని కేంద్రానికి కోరగా సానుకూల నిర్ణయం వచ్చినట్లు వివరించింది. ప్రస్తుత డీజిల్ బస్సులకి ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రోఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చేఅవకాశముందని కేంద్రమంత్రి కుమారస్వామి దృష్టికి సీఎం తీసుకెళ్లినట్లు తెలిపింది. ఎలక్ట్రిక్ బస్సులతో ప్రస్తుత ఆర్టీసీ డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతినకుండా చూడాలని అందుకోసం డీజిల్ బస్సులనే రిట్రోఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని సీఎం సూచించినట్లు తెలిపింది. వచ్చే మార్చి నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వివరించింది

# ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో అభివృద్ధి
- ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి




**టీ మీడియా, మే 23,సంగారెడ్డి:** ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని అన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లైనా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అ న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు (శుక్రవారం) జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు.భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుంది అని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పుల బాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం చేశారు.ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. 'మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది' అని వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. ప్రతిపక్ష నేతల అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర, కొండా సురేఖ పాల్గొన్నారు..

# హైదరాబాద్‌లో కొవిడ్ కలకలం

## కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కొవిడ్ పాజిటివ్ నిర్ధరణ

## - ఏపీలోనూ కరోనా కేసు నమోదు



**టీ మీడియా, మే 23, హైదరాబాద్ బ్యూరో:** ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి వల్లీ వచ్చింది. తెలంగాణలో కొవిడ్ కలకలం రేపింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో కొవిడ్ కేసు నమోదయింది. కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కొవిడ్ పాజిటివ్ నిర్ధరణ అయినట్లు వైద్యాధికారులు తెలిపారు. అలాగే ఏపీలోని విశాఖ జిల్లాలో కొవిడ్-19 కేసు నమోదైంది. మద్దిలపాలెంకు చెందిన మహిళకు కొవిడ్ 19 పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు అధికారులు వెల్లడిచారు.

### వైద్యుల సూచనలు

కరోనా వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి లక్షణాలు కనిపిస్తే ఇంట్లో విడిగా ఉండాలని, వైద్యుల సలహాలు, సూచనలు అనుసరించి మందులు వాడాలని తెలిపారు. ప్రయాణాల్లోనూ, జనసమూహాల్లో ఉన్నప్పుడు తప్పని సరిగా మాస్కులు వాడాలని అధికారులు తెలిపారు. కొవిడ్ కేసుల ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చినవారు అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

### వేల సంఖ్యలో కేసులు నమోదు

మే 19నాటికి దేశవ్యాప్తంగా 257 కొవిడ్ కేసులు ఉన్నట్లు ఇటీవల కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ కొవిడ్ కేసులన్నీ దాదాపుగా తేలికపాటివేనని, ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సింగపూర్, హాంకాంగ్‌లో కొవిడ్ కేసులు పెరుగుతుండడం వల్ల అప్రమత్తమయ్యామని పేర్కొంది. సింగపూర్, చైనా, థాయ్‌లాండ్‌లో కొవిడ్ పెరుగుదల తీవ్రంగా ఉంది. వారంలోనే వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయి. ఆసియా దేశాల్లో కొత్తగా నమోదు అవుతున్న కేసుల వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉన్నట్లు చెబుతున్నారు. మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ కేసులు ఇవేనని సింగపూర్ ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత కొవిడ్-19 వ్యాక్సిన్‌లో జేఎన్.1 వేరియంట్‌ను ఉపయోగించినట్లు వెల్లడించింది.

# దిల్లీలో సీఎం చంద్రబాబు బిజీ

## - కేంద్రమంత్రులతో వరుస భేటీలు





**టీ మీడియా, మే 23,దిల్లీ :** సీఎం చంద్రబాబు నాయుడు దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా నేడు పలువురు మంత్రులతో వరుసగా సమావేశంఅయ్యారు . కేంద్ర పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం కోరారు. సమావేశం అనంతరం చర్చలు ఫలవంతంగా సాగాయని చంద్రబాబు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం కేటాయింపు కోసం కేంద్ర ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషితో ఫలవంతమైన సమావేశం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్, బీసీ వినియోగదారులకు సబ్సిడీ యాక్సెస్, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10,000 రూఫ్‌టాప్ యూనిట్లను సాధించడం తమ లక్ష్యంగా స్పష్టం చేశారు.కేంద్రం మద్దతుతో, ఇంధన ఖర్చులను తగ్గిస్తామన్నారు. ప్రజలను శక్తివంతం చేస్తూ భారతదేశ క్లీన్ ఎనర్జీ పరివర్తనకు నాయకత్వం వహిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అనంతరం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌ను కలిశారు. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై సీఎం చర్చించారు. బీఈఎల్ డిఫెన్స్ కాంప్లెక్స్, హెచ్ఏఎల్-ఏఎంసీఏపైనా చర్చించినట్లు తెలుస్తోంది. తరువాత కేంద్రమంత్రి సి.ఆర్. పాటిల్‌ను సీఎం చంద్రబాబు కలిసి, రాష్ట్రానికి సాయాన్ని కోరారు.

## బెట్టింగ్ యాప్స్‌పై

# కేఏ పాల్ పిటిషన్

## - కేంద్రానికి ధర్మాసనం నోటీసులు




**టి మీడియా, మే 23, ఢిల్లీ:** అన్ని ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై నిషేధం విధించాలని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులను శుక్రవారం జారీ చేసింది. ఈ మేరకు పలు వ్యాఖ్యలు కూడా చేసింది.అన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వల్ల అనేక మంది పిల్లలు బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు కేఏ పాల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. చాలా మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు, నటులు, క్రికెటర్లు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్నారని, దాని వల్ల పిల్లలు ఆకర్షితులవుతున్నారని ఆరోపించారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలపై చర్యలు తీసుకోవాలని కోరారు.విచారణ సందర్భంగా కోర్టుకు ప్రత్యక్షంగా హాజరైన పాల్, "గత రెండు సంవత్సరాల్లో పిల్లలను కోల్పోయిన అనేక మంది తల్లిదండ్రుల తరపున నేను ఇక్కడ ఉన్నాను. 25 మంది బాలీవుడ్, టాలీవుడ్ నటులు/ఇన్‌ఫ్లుయెన్సర్లు అమాయకుల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఒక్క తెలంగాణలోనే 1,023 మందికి పైగా బలవన్మరణానికి పాల్పడ్డారు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినందున, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణలో ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు అయింది" అని కోర్టుకు తెలిపారు.అయితే బెట్టింగ్ సమాజ వికృత చర్య అని ధర్మాసనం వ్యాఖ్యనించింది. చట్టాన్ని అమలు చేయడం వల్ల ప్రజలు స్వచ్ఛందంగా బెట్టింగ్‌లో పాల్గొనడాన్ని ఆపలేమని పేర్కొంది. "ఏం చేయవచ్చు ప్రధానంగా దాన్ని ఆపాలని మేం మీతో ఉన్నాం. కానీ బహుశా మీరు చట్టం ద్వారా దీనిని ఆపవచ్చనే అపోహలో ఉన్నారు. ప్రజలు మరణించడం మనం ఆపలేనట్లే, బెట్టింగ్‌లో పాల్గొనకుండా చట్టం కూడా నిరోధించదు" అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ అంశంపై కేంద్రం ఏమి చేస్తుందో అడుగుతామని తెలిపారు.

# నేషనల్ హైవేపై డోంట్ వర్రీ

## టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే చాలు




**టీ మీడియా, మే 23, హైదరాబాద్ బ్యూరో:** మీరు జాతీయ రహదారిపై దూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. అక్కడ మీ వెహికల్‌కి ఏదైనా ప్రమాదం జరిగినా, పెట్రోల్, డీజిల్ అయిపోయినా, అకస్మాత్తుగా హైవేపై వాహనం నిలిచిపోయినా, టైర్ పంక్చర్ అయినా వెంటనే చాలా మంది ప్రయాణికులు ఆందోళనకు గురవుతారు. ఏంటీ ఎవరీలేని ప్రాంతంలో ఇలా జరిగింది.ఇప్పుడు ఎవరికీ దీని గురించి చెప్పాలి పోలీసులకు ఫోన్ చేస్తే ఈ ప్రాంతానికి చేరుకోవడానికి సమయం పడుతుందే అని ఆలోచిస్తూ ఉంటారు. కానీ మీరు ఆందోళన చెందకుండా ఈ 1033 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే తక్షణమే సాయం అందించడానికి మీ దగ్గరకు వస్తారు. ఇక ఎంచక్కా మీ ప్రయాణాన్ని సాఫీగా సాగించవచ్చు.

### టోల్? ఫ్రీ నంబరు 1033కి కాల్ చేస్తే

రోడ్డు ప్రమాదం జరిగితే ఘటనాస్థలానికి అంబులెన్స్ పంపించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తారు. మార్గమధ్యలో వాహనంలో ఇంధనం అయిపోతే పెట్రోలింగ్ వాహన సిబ్బంది పంపించి ఐదు లీటర్ల పెట్రోల్ లేదా డీజిల్‌ను తెచ్చి ఇస్తారు. అయితే ఇక్కడ ఇంధన ధరను వాహనదారుడే చెల్లించాల్సి ఉంటుందనే విషయం మరిచిపోకూడదు.వాహనం టైరు పంక్చర్ అయితే పెట్రోలింగ్ సిబ్బంది వచ్చి టైరు బిగించడానికి సాయం చేస్తారు.

### సేవలు పూర్తిగా ఉచితం

టోల్‌ఫ్రీ నంబరు 1033కి కాల్ చేస్తే దేశంలోని ఏ జాతీయ రహదారిపై ప్రయాణించిన ఈ సేవలన్నీ ఉచితంగానే అందుతాయి. వాహనదారుడు ఫోన్ చేసిన 20-25 నిమిషాల్లోపే ఘటనా స్థలానికి పెట్రోలింగ్, రెస్క్యూ సిబ్బంది చేరుకుంటారు. ఈ టోల్ ఫ్రీ నంబరును దిల్లీలోని ఎన్‌హెచ్ఏఐ నుంచి పర్యవేస్తిస్తోంది. నేషనల్ హైవేపై ఏదైనా జరిగితే ఫోన్ కాల్ వచ్చిన వెంటనే హైవే నంబరు, లొకేషన్ వారు అడుగుతారు. వారికి కాల్ చేయగానే ముందుగా పెట్రోలింగ్ సిబ్బందికి కాల్ చేసి సమాచారం అందిస్తారు. అక్కడ వారు స్పందించకపోతే ప్రాజెక్టు మేనేజర్‌కి, అతడు కూడా స్పందించకపోతే ప్రాజెక్టు డైరెక్టర్‌కు ఫోన్ చేస్తూనే ఉంటారు.

### సమస్య తీరిన తర్వాత వారికి కాల్

ఇలా పెట్రోలింగ్ సిబ్బంది లేదా అక్కడికి వెళ్లిన ప్రాజెక్టు అధికారులు సమస్య పరిష్కారం అయిన తర్వాత కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి తెలుపుతారు. మరల 1033 నంబర్? నుంచి వాహనదారుడికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం అయిందా లేదా ఎవరైనా డబ్బులు అడిగారా మీరు ఇచ్చారా అని ఆరీ తీస్తారు.ఈ ఉచిత సేవలపై వాహనదారులకు అవగాహన కలిగేలా ప్రతి జాతీయ రహదారిపై ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒక బోర్డును ఎన్‌హెచ్ఏఐ ఏర్పాటు చేసింది. తెలుగు, ఇంగ్లీష్‌లో ఏర్పాటు చేసిన 1033 బోర్డులు డివైడర్ మధ్యలో రోడ్డు పక్కనే ఉంటాయి. దీనిపై వాహనదారుల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కూడా ఇది దోహదం చేస్తుంది.

# కరోనాపై ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు

## - మంత్రి సత్యకుమార్




**టీ మీడియా, మే 23,అమరావతి :** రాష్ట్ర వ్యాప్తంగా విశాఖలో ఒక కోవిడ్ కేసు మాత్రమే నమోదైందని వైద్యారోగ్యా శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. అలానే కోవిడ్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళగిరి ఏపీఐసీసీ భవనంలో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో కోవిడ్, సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. అలానే అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ప్రజలు కోవిడ్‌పై భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.కోవిడ్ సోకిన వ్యక్తి ఆరోగ్యం నిలకడగానే ఉందని ఇంటి వద్ద క్వారంటైన్‌లో ఉండి చికిత్స పొందుతున్నాడని మంత్రి తెలిపారు. కోవిడ్ సోకిన వ్యక్తి విదేశాలు పర్యటించలేదని ఎలా కోవిడ్ వచ్చిందనే అంశంపై ఆరా తీస్తున్నామని తెలిపారు. సమీక్షలో వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్,సెకండరీ హెల్త్ డైరెక్టర్ డా.సిరి, ఆరోగ్యశ్రీ సీఈవోతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్..

## -నలుగురు మావోయిస్టులు మృతి




**టీ మీడియా, మే 23,-గడ్చిరోలి :** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి రక్తపుటేరు పారింది. మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మరణించారని సీనియర్ అధికారి శుక్రవారం తెలిపారు. మహారాష్ట్ర -ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో కవండే ప్రాంతంలో ఇటీవల ప్రారంభించిన ఎఫ్ఓబి(ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) సమీపంలో మావోయిస్టుల గురించి విశ్వసనీయ వర్గాలు అందించిన సమాచారం ఆధారంగా గురువారం మధ్యాహ్నం నుండి కూంబింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. పోలీసుల ప్రత్యేక కమాండో యూనిట్ సి-60 మరియు సిఆర్‌పిఎఫ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టిందని అన్నారు. డజనుకి పైగా సి-60 (300 యూనిట్‌లు) కమాండోలు, సిఆర్‌పిఎఫ్‌కి చెందిన ఒక యూనిట్ కవాండే, నెల్గుండ ప్రాంతాల నుండి ఇంద్రావతి నది ఒడ్డున ఆపరేషన్ ప్రారంభించాయని అన్నారు. సుమారు రెండు గంటల పాటు కాల్పులు కొనసాగాయని అన్నారు. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చేపట్టగా నలుగురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయని వెల్లడించారు.

# హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థుల ప్రవేశానికి అనుమతి నిరాకరణ



**టీ మీడియా, మే 23,వాషింగ్టన్ :** హార్వర్డ్ యూనివర్సిటీలో విదేశీ విద్యార్థులను చేర్చుకునే అనుమతిని ట్రంప్ యంత్రాంగం రద్దు చేసింది. యూనివర్సిటీపై కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నొయెమ్ పేర్కొన్నారు. హార్వర్డ్ యూనివర్సిటీకి గురువారం పంపిన లేఖలో ఆమె పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభయ్యే ముందు హార్వర్డ్ స్టూడెంట్ అండ్ ఎక్సేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ సర్టిఫికేషన్( విదేశీ విద్యార్థులకు అనుమతి) తిరిగి పొందే అవకాశాన్ని కోరుకుంటే.. వారు 72 గంటల్లోపు అవసరమైన సమాచారాన్ని అందించాల్సి వుంటుందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ యూనివర్సిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థులు ఇతర క్యాంపస్‌లకు బదిలీ కావాల్సి వుంటుంది లేదా చట్టపరమైన హోదాను కోల్పోతారని తెలిపింది.ఈ చర్య హార్వర్డ్‌ను హింస, యూదు వ్యతిరేకతకు బాధ్యులుగా చేస్తుంది. విదేశీ విద్యార్థులను యూనివర్సిటీలో చేర్చుకోవడం హక్కు కాదు, ప్రత్యేక హక్కు అని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు. విదేశీ విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న అధిక ట్యూషన్ ఫీజులు యూనివర్సిటీ బిలియన్ డాలర్ల నిధిని నింపడానికి సహాయపడుతోందని అన్నారు.యూనివర్సిటీ సమాచారం ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో హార్వర్డ్‌లో సుమారు 6,800 మంది విదేశీ విద్యార్థులను చేర్చుకోగా, యూనివర్సిటీ మొత్తం నమోదులో ఇది 27శాతం. ప్రతి ఏడాది 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు మరియు స్కాలర్లు హార్వర్డ్‌లో చదువుతున్నారని యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ పేర్కొంది. ప్రస్తుతం భారతదేశం నుండి 788 మంది విద్యార్థులు హార్వర్డ్ యూనివర్సిటీలో చేరారు.

# ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ అరెస్ట్



**టీ మీడియా, మే 23,చండీఘర్ :** విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన హిమాచల్ ప్రదేశ్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. బండ్ల హైడ్రో ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ కూడా అయిన ఆయనను బిలాస్‌పూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2024 మార్చి నాటి వీడియో ఒకటి వైరల్ అయిన తర్వాత ఈ ఫిర్యాదులు వెలుగులోకి వచ్చాయి. ఆస్పత్రిలో చేరిన విద్యార్థినిని నిందితుడు దుప్పటి కింద అనుచితంగా తాకడానికి యత్నిస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. ప్రిన్సిపల్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ గురువారం విద్యార్థులు క్యాంపస్‌లో భారీ నిరసన చేపట్టారు.సుందర్ నగర్ ఇంజనీరింగ్ కాలేజీ పూర్వ విద్యార్థిని ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈ-సమాధన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. సుందర్ నగర్ ఇంజనీరింగ్ కాలేజీలో తాను చదువుతున్న సమయంలో, అప్పటి సీనియర్ ఫ్యాకల్టీ సభ్యుడిగా పనిచేస్తున్న బండ్ల హైడ్రో ఇంజనీరింగ్ కాలేజ్ ప్రస్తుత డైరెక్టర్ విద్యార్థినులతో అనుచితంగా ప్రవర్తించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఫిర్యాదును తీసుకున్నారు కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.ఈ ఫిర్యాదులపై జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసి, ఆ నివేదికను సాంకేతిక విద్యాశాఖకు సమర్పించినట్లు కమిటీ చైర్‌పర్సన్ విభాశర్మ తెలిపారు. అన్ని పార్టీల వాంగ్మూలాలను నమోదు చేసిన తర్వాత కమిటీ ఒక నివేదికను రూపొందించి సంబంధిత శాఖకు సమర్పించిందని అన్నారు. నిందితునిపై లైంగిక వేధింపుల అభియోగాలపై కేసు నమోదుచేశామని, ప్రిన్సిపల్‌ను అదుపులోకి తీసుకున్నామన బిలాస్‌పూర్ పోలీస్ సూపరింటెండెట్ సందీప్ ధవాల్ తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే వర్ధంతిని విజయవంతం చేద్దాం

## -ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్



**టీ మీడియా, మే 23, వనపర్తి బ్యూరో :** బడుగు బలహీన వర్గాల నాయకులు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు మూలమల్ల జయరాములు 40 వ వర్ధంతి సందర్భంగా శనివారం పాల కేంద్రం దగ్గర ఆయన సమాధి ప్రాంతంలో శనివారం ఉదయం 7 గంటల నుండి 9:30 వరకు, అలాగే మహబూబ్నగర్ లో 10:30 కు అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో, బీసీ సంఘాల తరఫున, అన్ని రాజకీయ పార్టీల తరఫున, నివాళులు అర్పించడం జరుగుతుంది. కనుక బడుగు బలహీన వర్గాల నాయకులు కార్యకర్తలు, వనపర్తి జిల్లా, పట్టణ ప్రజలు ముఖ్యంగా పత్రికా, మీడియా మిత్రులకు అందరికీ అఖిలపక్ష ఐక్యవేదిక తరపున ఆహ్వానం పలికారు. గత 40 సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యేలను విస్మారించిన నాయకులకు చంపపెట్టులా అఖిలపక్ష ఐక్యవేదిక ద్వారా నాలుగు సంవత్సరాల నుండి వారి కోసం ఉద్యమాలు చేయడం జరిగింది .వారి ఉద్యమానికి గౌరవించి ఈ మధ్యలో డాక్టర్ బాలకృష్ణయ్య, జయ రాములు పేర్లను పరిగణలోకి తీసుకోని మెడికల్ కాలేజీకి, సమీకృత విద్యా భవన్ లకు వారి పేరు పెట్టడం జరిగింది. బీసీ నాయకుల్లారా పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. అందుకే కలిసి రండి మీ మీ హోదాలను మీరే తెచ్చుకోండి ఒకడు ఇస్తే మనం ఎందుకు తీసుకోవాలి. బీసీలను ఏకమవుదాం, ఈ తల బిరుసు నాయకుల అవినీతిని అరికడదాం. చేయి చేయి కలుపుదాం బీసీ రాజ్యం తెచ్చుకుందాం అని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు.

# కిడ్నాప్ కథ అల్లిన తల్లి

## - 80 రోజుల పసికందు హత్య



**టీ మీడియా, మే 23,- దుబ్బాక:** నవ మాసాలు మోసి జన్మనిచ్చిన కన్నతల్లి మానవత్వం మరిచి కర్కశంగా మారింది. 80 రోజుల పసికందు అని చూడకుండా బావిలో పడేసి తల్లిగా మాయని మచ్చను తెచ్చుకుంది. పేగుబంధానికి విలువ లేకుండా చేసింది. గురువారం రాత్రి ఒడిలో నిద్రిస్తున్న తన కుమారుడిని ఎవరో దుండగులు కిడ్నాప్? చేశారని అబద్ధాలు చెప్పి భర్తను, పోలీసులను నమ్మించే ప్రయత్నం చేసింది. కానీ పోలీసులు తమదైన రీతిలో విచారించడంతో ఆమె అసలు నిజం ఒప్పుకుంది. ఈ విషాద ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని అప్పనపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. పసికందు మృతదేహాన్ని బావి నుంచి గురువారం వెలికి తీశారు.దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్? తెలిపిన వివరాల ప్రకారం, సిద్దిపేట రూరల్? మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రామగళ్ల శ్రీమాన్? నంగనూరు మండలం నర్మెట్టకు చెందిన కవితను మూడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. పుల్లూరులోనే వారు నివాసం ఉంటున్నారు. శ్రీమాన్? ఇటీవల రెండు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లి రావడంతో గ్రామంలో పరువు పోయిందని భార్య భావించింది.అమ్మమ్మ ఊరైన అప్పనపల్లిలో గత రెండు నెలల నుంచి వారు ఉంటున్నారు. ఎంతో ఆనందంగా ఉంటుందనుకున్న జీవితం ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలో వారికి కుమారుడు జన్మించాడు. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త తరచూ వేధింపులకు గురి చేస్తుండటం, ఆర్థిక ఇబ్బందులు, భర్త ప్రవర్తన, వ్యవహార శైలి నచ్చని కవిత భర్తతో విడిపోవడానికి నిర్ణయించుకుంది.ఈ క్రమంలో పసికందు అడ్డుగా ఉన్నాడు. చిన్నారిని తప్పిస్తే భర్తను విడిచిపెట్టి హాయిగా ఉండొచ్చని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పసికందు దీక్షిత్? కుమార్?ను తీసుకెళ్లి గ్రామశివారులో ఉన్న పాడుబడిన వ్యవసాయ బావిలో విసిరేసి అక్కడి నుంచి వెళ్లిపోయింది. తన దగ్గర నుంచి ఇద్దరు ముసుగు వేసుకొని వచ్చిన దుండగులు బాబును ఎత్తుకెళ్లిపోయారని భర్తకు చెప్పింది. అందరినీ తప్పుదోవ పట్టిస్తూ కిడ్నాప్? జరిగినట్లుగా పోలీసులకు ఫిర్యాదు చేసింది.దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవిత చెబుతున్న విషయాలకు, జరిగిన ఘటనకు పొంతన లేకపోవడంతో ఆమెను తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయటపడింది. భర్త నుంచి విడిపోయి దూరంగా వెళ్లిపోవాలని అడ్డుగా ఉన్న కుమారుడిని తానే బావిలో వేసి చంపినట్లు అంగీకరించింది. దీంతో ఆమె భర్త శ్రీమాన్? ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిడ్నాప్? కేసును హత్య కేసుగా పోలీసులు మార్చారు. అనంతరం కవితను అరెస్టు చేసి రిమాండ్?కు తరలించారు.



# 2 ఎకరాల సర్కార్ స్థలం కబ్జా

## -నెలకు రూ.10లక్షలకు అద్దెకిచ్చిన ఘనుడు -

**టీ మీడియా, మే 23, జూబ్లీహిల్స్ : హైదరాబాద్?** లోని జూబ్లీహిల్స్‌లో సుమారు రూ.200 కోట్లు విలువ చేసే రెండు ఎకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి దగ్గరలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది నేలమట్టం చేశారు. ఇంటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను కబ్జాదారుడు ఆక్రమించాడు. హోటల్, హాస్టల్‌కు అద్దెకు ఇచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు.

### జీహెచ్ఎంసీ చక్కటి పార్క్‌ను ఏర్పాటు

ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజమాని ఫిర్యాదు చేశాడు. స్పందించిన హైడ్రా గతంలోనే కిరాయిదారుడికి నోటీసులు ఇచ్చింది. సదరు కిరాయిదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ నిర్మాణాలపై ఎలాంటి హక్కు లేదని, రహదారి, నాలాను ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలాతో పాటు రహదారిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించడంతో హైడ్రా రంగంలోకి దిగింది. ఇవాళ బుల్డోజర్లతో వాటిని నేలమట్టం చేసింది. అదే ప్రదేశంలో జీహెచ్ఎంసీ చక్కటి పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు.

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

## -ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి




**టీ మీడియా, మే 23,ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరెట్ లో ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.లి ఈ సందర్భంగా లిఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూలి మున్నేరు నదిపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్, సీతారామ ఎత్తి పోతల పథకం, జాతీయ రహదారుల నిర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులు, భూ నిర్వాసితులతో నేరుగా చర్చిస్తూ ఎటువంటి ఆందోళనలు జరగకుండా సానుకూల వాతావరణంలో భూసేకరణ ప్రక్రియ జరిగేలా చూడాలని అన్నారు సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా యాతాలకుంట టన్నెల్, పాలేరు రిజర్వాయర్ లింక్, డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేపట్టేందుకు పకడ్బందీ కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. రైతులకు పరిహారం అందించే అంశంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, చట్ట ప్రకారం సంపూర్ణ పరిహారం రైతులకు అందేలా అధికారులు పనిచేయాలని, భూ సేకరణ అంశంలో మానవీయ కోణంలో అధికారులు వ్యవహరించాలని అన్నారు.లి ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఇర్రిగేషన్ అధికారులు, కలెక్టరేట్ భూ సేకరణ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్ములమ్మ గుడి దారి సమస్య ముగింపు

## ఎమెకానిక్ శ్రీను దీక్షతో రోడ్డు కల సహకారం






**టీ మీడియా, మే 23, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం 23 వ వార్డు సంతబజార్ లో ఉన్న జమ్ములమ్మ గుడికి మున్సిపల్ కార్యాలయం పక్క నుంచి జములమ్మ గుడి వరకు వేస్తున్న సీసీ రోడ్డును శుక్రవారం పరిశీలిస్తున్న సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య. ఆయన మాట్లాడుతూ గతంలో జమ్ములమ్మ గుడి ముందర పశువుల సంతా సాగేది అని ఆ తర్వాత ఆదే స్థలంలో జమ్ములమ్మ గుడి కి దారి వదిలి మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించారని పూర్వం నుండి జమ్ములమ్మ గుడికి మున్సిపల్ ఆఫీస్ పక్కనుంచి దారి ఉండేదని తెలంగాణ ఏర్పడిన తర్వాత జిల్లా పోలీస్ కార్యాలయం వనపర్తికి రావడంతో మున్సిపల్ కార్యాలయాన్ని వెంకటేశ్వర గుడి ముందర ఉన్న ఇండోర్ స్టేడియంలోకి మార్చి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా పోలీస్ కార్యాలయము ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడు పోలీస్ కార్యాలయానికి సెక్యూరిటీ ప్రాబ్లం అవుతుందని దారిని పోలీసు అధికారులు గోడ కట్టి మూసివేయడం జరిగినది. జమ్ములమ్మ గుడి కి దారి వదలాలని అప్పటి అధికారులను కోరగా వారు స్పందించకుండా జమ్ములమ్మ గుడికి దారి లేకుండా కంపౌండ్ నిర్మించుకోవడం జరిగింది. కొన్ని రోజుల తర్వాత రోజురోజుకు జమ్ములమ్మ గుడి అభివృద్ధి చెందుతూ,భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అది చూసిన మెకానిక్ శ్రీను గుడికి తూర్పు మెయిన్ రోడ్డు నుంచి దారి ఉండాలి అని అధికారులను కోరగా వారు స్పందించకపోవడంతో మెకానిక్ శ్రీను ఆమరణ దీక్ష కి కూర్చోవడం జరిగింది. ఇట్టి దీక్షకు 22,23 వార్డు ప్రజలు మరియు పట్టణ జమ్ములమ్మ భక్తులు వివిధ రాజకీయ కుల సంఘాల నాయకులు మద్దతు తెలిపి దీక్షలో కూర్చోవడం జరిగింది. దీక్ష విరమించాలని బెదిరింపులు, పోలీసులు కేసులు చేస్తామని అధికారులు బెదిరించిన వినకుండా రోడ్డుకు దారి ఇస్తామని జిల్లా కలెక్టర్ లేదా స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చేవరకు దీక్ష కొనసాగిస్తూనే ఉంటానని తెలియజేసిన మెకానిక్ శ్రీను దీక్షలో కూర్చున్న వారు తేల్చి చెప్పారు. అప్పుడు మున్సిపల్ చైర్మన్ అయినటువంటి పుట్టపాకుల మహేష్ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘరెడ్డి తో దీక్ష శిబిరంలో ఉన్న అందరి ముందు ఫోన్లో మాట్లాడించి నెల రోజులలో 8 ఫీట్ల రోడ్డు ఇస్తామని వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి హామీ ఇవ్వడంతో అప్పటి చైర్మన్ మహేష్ చేతితో ఇచ్చిన నిమ్మరసాన్ని తాగి దీక్ష విరవింపజేసిన మెకానిక్ శ్రీను. మళ్లీ కొంతమంది రాజకీయ నాయకుల జోక్యంతో నెల రోజులు రెండు నెలలు మూడు నెలలు అవుతున్న రోడ్డు పనులు మొదలు కాకపోవడంతో మున్సిపల్ అధికారులను కలవగా ఎలాంటి స్పందన రాకపోవడంతో మెకానిక్ శ్రీను మున్సిపల్ కాంపౌండ్ గోడ కూల్చి పనులు ప్రారంభించాలని నిర్ణయించి జమ్మలమ్మ గుడి దగ్గరికి వెళ్లడం జరిగింది. మెకానిక్ శ్రీను వెంబడి కాంపౌండ్ గోడ కూల్చడానికి బిజెపి నాయకుడు బచ్చురాము, 23వ వార్డు నాయకులు వంగూరు అంజి,ఉందెకోటి అంజి,ఉందెకోటి వెంకటేష్, ఉందెకోటి నాగన్న ముందుకు వచ్చి మెకానిక్ శ్రీనుతో పాటు కాంపౌండ్ గోడ కూల్చడానికి ముందుకు వచ్చి కాంపౌండ్ గోడ కూల్చడం జరిగింది అని అన్నారు.అదే రోజు కూల్చిన కాంపౌండ్ ఇటుకలను స్వయంగా వారే తొలగించి, మట్టి పోయించి మట్టిని చదును చేసి మట్టి రోడ్డును ఆ రోజే తయారు చేయడం జరిగింది. అక్కడ రోడ్డు కి అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలను మెకానిక్ శ్రీను కరెంటు ఏఈతో మాట్లాడి దగ్గరుండి రోడ్డు మధ్యలోనుంచి కరెంటు స్తంభాలను తొలగించడం జరిగింది. ఆ తర్వాత ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని, అప్పటి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ ని మట్టి రోడ్డుపై సిసి రోడ్డు వేయాలని మెకానిక్ శ్రీను కోరగా స్పందించి తక్షణమే మంజూరు చేసి శుక్రవారం సిసి రోడ్డు వేస్తున్నందుకు రోడ్డు రావడానికి ప్రధాన కారణమైన మెకానిక్ శ్రీను కి,సిసి రోడ్డు మంజూరు చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి, అప్పటి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ కి, అప్పటి వైస్ చైర్మన్ పాకనటి కృష్ణ కి రోడ్డు గురించి మెకానిక్ శ్రీను వెంబడి ఉన్న బచ్చు రాము, వంగూరు అంజి,ఉందేకొటి అంజి, రవి రెడ్డి, జానంపేట నాగరాజు, సింగొటం నాయుడు, బాలరాజు నాయుడు, వజిత్ అలీ ఖాన్ కడుకుంట్ల వెంకటేష్ మన్నోజి ఎంట్ల శ్రీను, వి నాగన్న,వి వెంకటేష్, రాజు ముదిరాజ్, నాగేంద్రం, బాలకృష్ణ వంగూరు మన్యం, వడ్డే మహేష్, మీసాల ఆంజనేయులు,వెంకటరమణ,రవి సాగర్,నాగశేషమ్మ,22,23 వ వార్డు మహిళలకు, తదితరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# విత్తన చట్టంలోబడి అమ్మకాలు జరపాలి.

## -ఏడీఏ అపర్ణ.




**టీ మీడియా, మే 23,మద్నూర్:** మద్నూర్ మండలంలో పలు విత్తన దుకాణాలను కామారెడ్డి జిల్లా నుంచి వచ్చిన విత్తన తనిఖీ బృందం ఏ డి ఏ. శ్రీమతి అపర్ణ ఆధ్వర్యంలో, పవన్ కుమార్ ఏ ఓ కామారెడ్డి, నరేంద్ర ఏ ఓ బీబీపేట్, తనిఖీ చేపడుతూ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులకు నాణ్యతమైన విత్తనాలు మరియు విత్తన చట్టం పరిధిలో లోబడి అమ్మాలని సూచించారు. అందరూ విత్తన డీలర్లు తెచ్చుకున్న విత్తన స్టాక్స్ ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలి. అలాగేఏ స్టాక్స్, ఏ కంపెనీ స్టాక్ తెచ్చుకున్నారో వాటి పిసి లు మరియు బిల్స్ ,ఇన్వేస్ పెట్టుకోవాలి.రైతులకు అమ్మిన విత్తనాలకు రసీదు తప్పకుండా ఇవ్వాలి. రైతులు ప్యాకింగ్ లేని విత్తనాలు కొనొద్దు అలాగే మధ్య దళారుల దగ్గర కాకుండా లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గరే విత్తనాలు కొనాలనీ తెలిపారు. విత్తన డీలర్లు ఎవరైనా పత్తి విత్తనాలను ,సోయా విత్తనాలను అధిక ధరలకు అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు , మండల డీలర్లు పాల్గొనారు.%---

# అమృత్ మిత్ర ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్




**టీ మీడియా, మే 23, మేడ్చల్:** దుండిగల్ మున్సిపల్ పరిధిలో దుండిగల్ వార్డు నందు ఉన్న పెద్ద చెరువు వద్ద "అమృత్ మిత్ర వాటర్ బాడి 2.%ఉ%" ఉమెన్ ట్రీస్ కార్యక్రమం ను మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా గ్రూపు మహిళ పొదుపు సభ్యులందరూ వాటర్ బాడీలను సందర్శించి వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి, అదేవిధంగా ప్లాస్టిక్ బ్యాన్లో భాగంగా జుట్ బ్యాగులను వాడాలని అందరికీ తెలియ చెప్పాలి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి మహిళ 10 మొక్కలు నాటాలని వివరించినారు, అదేవిధంగా మహిళా గ్రూపు సభ్యులతో ర్యాలీని చేసినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సివో మంజుల, మహిళ రిసోర్స్ పర్సన్స్, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు

# సగటు పౌరుడికి ఉన్న అనుమానాల్ని కవిత లేవనెత్తారు

## -కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖపైస్పందనలు

**టీ మీడియా, మే 23, హైదరాబాద్ బ్యూరో:**మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు బయటకు వచ్చిన లేఖపై మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ రఘునందన్ రావు స్పందించారు.బీజేపీ, బీఆర్?ఎస్?లు గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అనడానికి ఎమ్మెల్సీ కవిత లేఖ నిదర్శనమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ సగటు పౌరుడికి ఉన్న అనుమానాల్ని కవిత లేవనెత్తారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం పార్టీని బీజేపీకి సరెండర్ చేశారని ఆరోపించిన పొన్నం, కవిత లేఖపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.

### ముందు సమాధానం చెప్పండి

కేసీఆర్ సూచన మేరకే కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేశారని ఆరోపణ ఉందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీజేపీ సూచనలకు అనుగుణంగానే నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కవిత లేఖలో అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ సగటు పౌరుడికి ఉన్న అనుమానాల్ని కవిత లేవనెత్తారు. బీజేపీ, బీఆర్?ఎస్?లు గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అనడానికి ఎమ్మెల్సీ కవిత లేఖ నిదర్శనం. కవిత లేఖలో అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాలి.(పొన్నం ప్రభాకర్, మంత్రి)

### కవిత నేరుగా చెప్పొచ్చు కదా

బీఆర్?ఎస్?కు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రజతోత్సవ సభలో రాజు, యువరాజు ఫొటోలు తప్ప ఎవరూ లేరని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థి లేక బీజేపీకి ఓట్లు వేశారని, సిద్దిపేట, సిరిసిల్లలో తక్కువ మెజార్టీతో గెలిచారని బీఆర్‌ఎస్ పార్టీ గురించి ప్రజలు ఎవరూ ఆలోచించట్లేదని అన్నారు.కవిత రాసిన లేఖ ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? అని ప్రశ్నించారు. బీఆర్?ఎస్?లో చీలిక ఏమీ లేదని, ఇదంతా ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. దానిలో భాగమే ఈ లేఖని, తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? అని ప్రశ్నించారు. కవిత నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? అని అడిగారు. వారు గొడవపడరని, ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని తెలిపారు.బీఆర్‌ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదు. రజతోత్సవ సభలో రాజు, యువరాజు ఫొటోలు తప్ప ఎవరూ లేరు. బీఆర్‌ఎస్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థి లేక బీజేపీకి ఓట్లు వేశారు. సిద్దిపేట, సిరిసిల్లలో తక్కువ మెజార్టీతో గెలిచారు. బీఆర్‌ఎస్ పార్టీ గురించి ప్రజలు ఎవరూ ఆలోచించట్లేదు."– కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి

### బీజేపీని బద్నాం చేసే కుట్రలు

ఎమ్మెల్సీ కవిత లెటర్ టూ డాడి అని రాసిన లేఖ ఓటీటీ ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. టైటిల్ కాంగ్రెస్ వదిలిన బాణం అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఅర్ఎస్ రెండు పార్టీలు విఫలం అయ్యాయని, అందుకే అవి రెండు కలిసి బీజేపీని బద్నాం చేసే కుట్రలకు తెరలేపాయని మండిపడ్డారు. కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకం అన్నారు. గాంధీల కుటుంబం అయిన కల్వకుంట్ల కుటుంబం అయిన వారి కుటుంబ సంక్షోభాలను గొడవలను ప్రజల భావోద్వేగాలుగా మలుస్తాయని విమర్శించారు. బీజేపీ ఎవరిని జైలుకు పంపదని, చట్టం ముందు దోషులని తేలితే వారు జైలుకు వెళుతారని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతుందని, ప్రజలు బీజేపీ పాలనను కోరుకుంటున్నారన్నారు.

### కవిత మరో షర్మిల

ఎమ్మెల్సీ కవిత కేసీఆర్‌కు రాసిన లేఖ రాజకీయ పంచాయతీనా, ఆస్తుల పంచాయతీనా అని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. కవిత చెప్పిన చెప్పకపోయిన తెలంగాణలో బీజేపీ బలపడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్లీనరీ సందర్భంగా కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు వచ్చిందన్నారు. కవితను బయటకు పంపించడం కోసం బావా, బామ్మర్దులు ఒక్కటి అయ్యారనే సంకేతం వారి సమావేశాల ద్వారా ఇచ్చారని ఆరోపించారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్టుగా కనిపిస్తుందన్నారు. కవిత లేఖ రాసిన రోజే కాంగ్రెస్?కు సంబంధించిన పత్రిక, టీవీలలో వార్త ప్రముఖంగా వచ్చిందని, కవిత కాంగ్రెస్?లోకి వెళ్ళే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. ఈ డ్రామా వెనకా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్టుగా కనిపిస్తోందన్నారు.




## మహిళా హెూంగార్డును సన్మానించిన ఎమ్మెల్యే

**టీ మీడియా,మే 23,చొప్పదండి క్రైమ్:**హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి విచ్చేసిన చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన వృద్ధ భక్తురాలు బండారి శంకరమ్మ అస్వస్థతకు గురికాగా మహిళా హెూంగార్డు కేసరి స్వరూప తన భుజాలపై మోసుకెళ్ళి 108లో జగిత్యాల ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించిన విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. శుక్రవారం మహిళా హెూంగార్డు కేసరి స్వరూపను శాలువాతో సత్కరించి ప్రోత్సాహకంగా నగదు అందించారు.

## లేఖ లీక్ వెనుక ఎవరో ఉండొచ్చు

### హైదరాబాద్ చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత




**టీ మీడియా, మే 23, హైదరాబాద్ బ్యూరో-:** కేసీఆర్ దేవుడు ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని, వారి వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న ఆమెకు శంషాబాద్ విమానాశ్రయంలో జాగృతి కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.వరంగల్ సభ తర్వాత రెండు వారాల క్రితం నా తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఓ లేఖ రాశానని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. ఆ లేఖలో తన అభిప్రాయాలు చెప్పానన్నారు. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. దీని వెనుక ఎవరూ ఉన్నారో తెలియదని చెప్పారు. నా కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుక పూర్తి చేసుకొని అమెరికా నుంచి వచ్చేలోపు లేఖను బహిర్గతం అయిందన్నారు.ఈ రకంగా లేఖ లీక్? కావడంతో హంగామా నడుస్తున్నట్లు తెలిసిందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని మొన్ననే చెప్పానని గుర్తు చేశారు. నేను అంతర్గతంగా కేసీఆర్‌కు రాసిన ఉత్తరం బహిర్గతం కావడం పార్టీలో ఉన్న అందరం ఆలోచించుకోవాల్సిన విషయమని వివరించారు. పార్టీలో ఉన్న నాయకులు అనుకుంటున్న విషయాలే నేను లేఖలో ప్రస్తావించానని స్పష్టం చేశారు.గతంలోనూ నా తండ్రికి అంతర్గతంగా లేఖలు రాశా. కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. మా నాయకుడు కేసీఆర్, ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుంది. కేసీఆర్ నాయకత్వంలోనే బీఆర్ఎస్ పార్టీ ముందుకెళ్తుంది. పార్టీలో చిన్న చిన్న లోపాలను చర్చించుకోవాల్సిన అవసరముంది. కోవర్టులను పక్కకు తప్పిస్తే పార్టీ బాగుపడుతుంది." అని కవిత అన్నారు.

## స్లీపర్ సెల్స్‌ను గుర్తిస్తున్నాం : డీజీపీ జితేందర్



**టీ మీడియా, మే 23, హైదరాబాద్ బ్యూరో-:** చార్మినార్ గుల్జార్? హౌస్ అగ్నిప్రమాదంపై విచారణ కొనసాగుతోందని డీజీపీ డాక్టర్? జితేందర్? తెలిపారు. ప్రభుత్వం కమిటీని నియమించిందని, కమిటీ నివేదిక రాగానే ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన చెప్పారు. నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు ఉంటాయన్నారు. హైదరాబాద్‌లో స్లీపర్ సెల్స్‌ను గుర్తిస్తున్నామని, వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. తాజాగా పట్టుబడిన ఉగ్ర కుట్ర సూత్రదారి సమీర్? కేసు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఉగ్ర కుట్రకు ఒక గ్రూపును ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారని, దీనిని కనిపెట్టి విచ్ఛిన్నం చేసినట్లు డీజీపీ వివరించారు.ఛత్తీస్‌గఢ్ ఆపరేషన్ కేంద్ర బలగాలు మాత్రమే నిర్వహించాయని డీజీపీ డా. జితేందర్ వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటివరకు 300 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మిగిలిన వారు ఇంకెవరైనా ఉంటే లొంగిపోవాలని సూచించారు. మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో గతంలో వరద వచ్చినప్పుడు ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటు చేశామన్నారు. వివిధ విభాగాల్లో 1000 మందికి శిక్షణ ఇచ్చినట్లు ఆయన వివరించారు. ఎన్డీఆర్ఎఫ్ స్థాయిలో రాష్ట్రంలో ఎస్డీఆర్ఎఫ్ పనిచేస్తుందన్నారు.ఇప్పుడు రెండు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశామని డీజీపీ స్పష్టం చేశారు. మిగతా సిబ్బంది శిక్షణలో ఉన్నారని చెప్పారు. వరదలు, విపత్తులు వచ్చినప్పుడు వరద బాధితులను రక్షించేందుకు ఎస్డీఆర్ఎఫ్ పని చేస్తోందన్నారు. ఎస్డీఆర్ఎఫ్ బృందం ఎన్డీఆర్ఎఫ్‌లోని వివిధ విభాగాలు ఐదు రాష్ట్రాల్లో శిక్షణ పొంది సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని డీజీపీ చెప్పారు. వరదలు వచ్చినప్పుడు ఎస్డీఆర్ఎఫ్ చేపట్టే సహాయ చర్యలపై హుస్సేన్‌సాగర్ జలాల్లో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అదనపు డీజీలు మహేశ్‌భగవత్, సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### - ఆరుగురు మృతి




**టి మీడియా, మే 23, కొమరోలు :** ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ-కారు ఢీకొని ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లాలోని కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో మృతి చెందిన వారిని గుర్తించారు. గజ్జల అంకాలు (50), గజ్జల జనార్ధన్, గజ్జల భవాని(20), గజ్జల నరసింహ(20), సన్నీగా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. గాయపడిన వారిలో జీతన్?, శిరీష ఉన్నారు. వారంతా బాపట్ల జిల్లా స్టువర్టుపురం వాసులుగా గుర్తించారు. నంద్యాల జిల్లాలోని మహానంది ఆలయాన్ని దర్శించుకుని తిరిగి స్వస్థలానికి వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న కారును లారీ ఢీకొట్టింది.ప్రకాశం జిల్లా తాటిచెర్ల మోటు దగ్గర ప్రమాదంపై మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంత్రి గొట్టిపాటి రవి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై జిల్లా ఎస్పీ, ఇతర అధికారులతో మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందజేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మహానందిని దర్శించుకుని వస్తూ ప్రమాదంలో స్టువర్టుపురం వాసులు మృతి చెందడం తనను ఎంతో బాధించిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గాయపడిన వ్యక్తికి సరైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అనగాని హామీ ఇచ్చారు.దైవ దర్శనానికి వెళ్లి వస్తూ ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మృతుల కుటుంబాలకు డోలా బాల వీరాంజనేయస్వామి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఘటనలో ఆరుగురు మృతి చెందడంపై మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు ఫోన్ చేసి సూచనలు చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశించారు.

## రెండు కోచ్‌లతో విజయవాడ మెట్రో

### - ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు జర్నీ



**టీ మీడియా, మే 23,విజయవాడ :**మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ప్రాథమిక ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. క్షేత్ర స్థాయిలో సర్వే చేసిన తరువాతే మెట్రో రైలు కార్పొరేషన్ అధికారులు తుది రూపు తీసుకొచ్చారు. దీనిని ఆచరణలోకి తీసుకొచ్చేందుకు రూ.205 కోట్లతో జనరల్ కన్సెల్టెంట్ ఎంపిక కోసం టెండరు పిలిచారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు రుణం ఇచ్చేందుకు ఏఐబీ ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ అంశంపై చర్చలు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన తరువాత దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ నెల రోజుల్లో అన్ని అంశాలు కొలిక్కి వచ్చే వీలుంది.ప్రారంభంలో ప్రతి రైలు రెండు బోగీలతో నడపనున్నారు. రెండు బోగీల్లో దాదాపు 500 మంది వరకు ప్రయాణించే వీలుంటుంది. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మెట్రో సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. రద్దీ ఉంటే ఉదయం 5 నుంచి అర్ధరాత్రి వరకు నడపనున్నారు. ఉదయం 9-11, సాయంత్రం 5-7 గంటల వరకు ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. సెలవు రోజులు, ఆదివారాలు రద్దీ తక్కువగా ఉంటే సర్వీసులను కుదించనున్నారు.తొలి దశలో రెండు కారిడర్లు: విజయవాడలో రానున్న మెట్రో రైలు ప్రాజెక్టు తొలి దశలో రెండు కారిడర్లను నిర్మించనున్నారు. 25.90 కిలో మీటర్లతో గన్నవరం విమానాశ్రయం నుంచి పీఎన్‌బీఎస్ వరకు ఒకటి, అదే విధంగా పెనమలూరు నుంచి పీఎన్‌బీఎస్ వరకు 12.50 కిలో మీటర్ల పొడవుతో మరొకటి రానున్నాయి. ఈ రెండు మార్గాల్లో మొత్తం 33 స్టేషన్లను ప్రస్తుతానికి ప్రతిపాదించారు. మెట్రో స్టేషన్లను ఎక్కువగా ప్రజా రవాణా వ్యవస్థలైన ఆర్టీసీ, రైల్వే, ఎయిర్?పోర్ట్?తో అనుసంధానం చేయనున్నారు. మెట్రో స్టేషన్ల వద్ద నుంచి అన్ని ముఖ్య ప్రాంతాలకు వెళ్లేలా సిటీ బస్సు సర్వీసులను నడపనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్, పీఎన్‌బీఎస్, గన్నవరం విమానాశ్రయంతో మెట్రో స్టేషన్లను అనుసంధానించడం ద్వారా ప్రయాణికులకు మేలు కలగనుంది. మెట్రో స్టేషన్ల వద్ద భద్రతా చర్యల కోసం సీసీ కెమెరాలు, బ్యాగేజీ స్కానర్లు, మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేస్తారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే స్టేషన్?లోకి అనుమతిస్తారు. మెట్రో స్టేషన్ల వద్ద వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించనున్నా పాదచారులు, సైకిల్‌పై వచ్చే వారి కోసం స్థలం లభ్యత మేరకు వేరుగా దారులను కేటాయించేందుకు పరిశీలిస్తున్నారు. టిక్కెట్ల జారీ కోసం స్మార్ట్ కార్డులు, సింగిల్ జర్నీ కోసం క్యూఆర్‌తో కూడిన టిక్కెట్లను జారీ చేస్తారు. మెట్రో రైళ్లతోపాటు సిటీ బస్సుల్లోనూ ఉపయోగించుకునేలా కామన్ మొబిలిటీ కార్డులనూ జారీ చేయనున్నారు. పార్కింగ్ ఫీజు కూడా ఈ కార్డుతో చెల్లించే అవకాశం ఉంటుంది. మెట్రో రైలు కోసం కేసరపల్లి, పీఎన్‌బీఎస్, పెనమలూరులో ప్రత్యేకంగా విద్యుత్తు సబ్‌స్టేషన్లు నిర్మించనున్నారు

## అక్రమ రవాణా కట్టడికి సంయుక్తంగా చర్యలు

### -మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నాదెండ్ల మనోహర్



**టీ మీడియా, మే 23, హైదరాబాద్ బ్యూరో-:** హైదరాబాద్‌లోని సివిల్స్ సప్లై భవనాన్ని పూర్తి స్థాయిలో తెలంగాణకు అప్పగించేందుకు ఇరురాష్ట్రాలు నిర్ణయించాయి. ఎర్రమంజిల్ పౌరసరఫరాల భవన్‌లో తెలుగు రాష్ట్రాల పౌరసరఫరాల శాఖ మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నాదెండ్ల మనోహర్, ఆ శాఖ కమిషనర్లు డీఎస్ చౌహాన్, సౌరభ్‌గౌర్ సమావేశమయ్యారు.ధాన్యం అక్రమ రవాణా కట్టడి గురించి మాట్లాడాం : పౌరసరఫరాల శాఖ, సంస్థ ఆస్తుల బదిలీపై మాట్లాడుకున్నామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. నాదెండ్ల ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాసైందని తెలంగాణ గుర్తు చేశారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా ఉన్న నాదెండ్లకే ఇవ్వాలన్నారు. ఇరు రాష్ట్రాల పౌరసరఫరా విధానాలు, ఉపయోగించే టెక్నాలజీ గురించి చర్చ జరిగిందని, అంతర్రాష్ట్రాల మధ్య ధాన్యం అక్రమ రవాణా కట్టడి గురించి మాట్లాడామని అన్నారు. ఆస్తుల బదిలీపై కూడా చర్చించామని, రాష్ట్ర విభజనలో సివిల్ సప్లై బిల్డింగ్‌లో సగం ఏపీకి వెళ్లిందని, జూన్ 1 నుంచి భవనం మొత్తం తెలంగాణకు అప్పగించనున్నారని తెలిపారు. ఇకపై ఆహార, అనుబంధ శాఖలన్నీ ఈ కార్యాలయంలోనే ఉండనున్నాయని, శాంతి శిఖర అపార్ట్‌మెంట్‌లో 16 ఫ్లాట్స్ ఉన్నాయని, అవి తెలంగాణకే రాబోతున్నాయని వివరించారు.పౌరసరఫరాల శాఖ ఆస్తుల బదిలీపై చర్చించాం. ఉమ్మడి రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖకు చాలా చోట్ల ప్లాట్లు ఉన్నాయి. రాష్ట్రంలోని 16 ప్లాట్లు తెలంగాణకే చెందేలా చర్చించాం. పౌరసరఫరాల శాఖకు చెందిన సమస్యలు పరిష్కరించుకోవాలని చర్చించాం. హైదరాబాద్‌లోని సివిల్ సప్లై భవనం తెలంగాణ టేకోవర్ చేస్తుంది.( ఉత్తమ్‌కుమార్ రెడ్డి, తెలంగాణ మంత్రి)

### రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం

ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆస్తులు బదిలీ కావాల్సి ఉందని, 25వేల చ.అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ సప్లై భవన్‌ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో టెక్నాలజీలో జరుగుతున్న మార్పులను మేం అందుకుంటామని, కాకినాడ నుంచి ఫిలిప్పిన్స్‌కు బియ్యం ఎగుమతి చేస్తున్నామని, దానికి అవసరమైన అన్ని సౌకర్యాలపై చర్చించామని పేర్కొన్నారు. 2 రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశమని తెలిపారు. వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేదే తమ ఉద్దేశమని చెప్పారు. ఏపీలో జూన్ 12 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం అందించనున్నట్లు చెప్పారు.%---



## పూతరేకులు టార్గెట్

### -మరోసారి కల్తీ నెయ్యి కలకలం

**టి మీడియా, మే 23, ఆత్రేయపురం :** ఏపీలో కల్తీ నెయ్యి విషయం మరోసారి చర్చనీయాంశమైంది. తిరుమల శ్రీవారి లడ్డూలో నెయ్యి కల్తీ వివాదం గత ఏడాది వెలుగుచూసిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనిపై విచారణకు సైతం ఆదేశించింది. తాజాగా ఆంధ్రప్రదేశ్?లో మరోసారి కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగుచూసింది.నోరూరించే పూతరేకుల తయారీకి ప్రసిద్ధి చెందిన కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురంలో మరోసారి నాణ్యతలేని నెయ్యి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. శ్రీలక్ష్మి డ్రైఫ్రూట్స్ గొడౌన్ వద్ద ఆటోలో కల్తీ నెయ్యి దిగుమతి అయినట్లు స్థానికులు గుర్తించి, వెంటనే వెళ్లి పరిశీలించారు. రెండు మూటల్లో సుమారు 66 కిలోల నాణ్యతలేని నెయ్యిని గుర్తించారు. అదే విధంగా ఈ విషయంపై గోడౌన్ యజమానిని పిలిపించి దుకాణంలో పరిశీలించగా, అక్కడ మరో 35 కిలోల వరకు కల్కీ నెయ్యిని పట్టుకుని రెవెన్యూ, పోలీస్ అధికారులకు సమాచారం అందించారు.గోడౌన్ వద్దకు చేరుకున్న అధికారులు మొత్తం 101 కిలోల నాణ్యత లేని నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. విషయాన్ని కాకినాడ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ బి. శ్రీనివాస్‌కు తెలియజేశారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా ఆహార నియంత్రణ అధికారి పి. శ్రీకాంత్ చేరుకుని నమూనాలు సేకరించి నాచారం లేబొరేటరీకి పంపించారు. బ్రాండెడ్ కాని నెయ్యి వాడినా, తయారీ తేదీ, లైసెన్స్ లేకుండా దుకాణాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

గతంలోనూ పలు ఘటనలు: నోరూరించే పూతరేకుల అనగానే వెంటనే గుర్తుకొచ్చే ప్రాంతం ఆత్రేయపురం. ప్రజల నుంచి వస్తున్న డిమాండ్ దృష్ట్యా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించాలనే అత్యాశతో కొంతమంది వ్యాపారులు నాణ్యత లేని నెయ్యి వాడుతున్నారు. అధికారుల దాడుల్లో పలుమార్లు ఈ వ్యవహారం బయటపడుతోంది. ఫిబ్రవరి 17న ఆహార నియంత్రణ అధికారులు దాడులు చేయగా ఆత్రేయపురం రేవులోని ఓ ముడిసరకు దుకాణంలో ఎటువంటి వివరాలు లేని 150 కిలోల నెయ్యి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మూడు నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపగా డాల్డా, పామాయిల్ కల్తీ జరిగినట్లు అధికారులు తేల్చారు. అప్పట్లో నిందితులపై కేసు కూడా నమోదు చేశారు.



## కాళేశ్వరం పరిసరాలు బురదమయం

### - ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**టి మీడియా, మే 23, కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి సరస్వతీ పుష్కరాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. నిన్న రాత్రి కురిసిన భారీ వర్షంతో.. కాళేశ్వర పరిసర ప్రాంతాలు పూర్తిగా బురదమయంగా మారాయి. బురద కారణంగా పార్కింగ్ వద్ద వాహనాలు ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పలు వాహనాలు బురదలో దిగబడటంతో వాటిని ప్రత్యేక వాహనాలతో బయటకు తీస్తున్నారు. ఎప్పటికప్పుడు పోలీసులు అధికారులు పర్యవేక్షిస్తూ వాహనాలను పునరుద్ధరించే దిశగా చర్యలు చేపడుతున్నారు.మరోవైపు పుష్కరాలకు భక్తులు పోటెత్తారు. కాళేశ్వరం వద్ద ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ట్రాఫిక్?లో ఇరుక్కుపోయిన కొంతమంది ప్రయాణికులు కాలినడకన పుష్కర ఘాట్‌కు చేరుకుంటున్నారు. పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను క్రమబద్ధీకరించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

**బురదలో కూరుకుపోతున్న వాహనాలు**

**12 రోజుల పాటు :** మే 15న మొదలైన సరస్వతి పుష్కరాలు ఈ నెల 26 వరకు కొనసాగనున్నాయి. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహించడంతో కాళేశ్వరం వద్ద త్రివేణీ సంగమంగా పిలవబడుతుంది. 12 ఏళ్లకు ఒక నది వద్ద జరిగే పండుగనే పుష్కరాలు అంటారు. ఈసారి 12 రోజుల పాటు సరస్వతి నదికి పుష్కరాలను ప్రభుత్వం జరుపుతోంది.

**సరస్వతి దేవీ విగ్రహం :**

సరస్వతి పుష్కరాలను ప్రతిష్మాత్మకంగా తీసుకున్న తెలంగాణ సర్కార్ రూ.35 కోట్లతో భక్తులకు అవసరమైన సదుపాయాలు సిద్ధం చేసింది. పనులు కాస్తంత ఆలస్యమైనా గడువులోగా పూర్తి చేశారు. పుష్కర ఘాట్లను సర్వాంగ సుందరంగా మంచి ఆకృతులలో తీర్చిదిద్దారు. జ్ఞాన సరస్వతి ఘాట్‌ను 86 మీటర్ల పొడవుతో కొత్తగా నిర్మించారు. కోటి రూపాయలతో తమిళనాడు రాష్ట్రంలోని మహబలిపురం నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన సరస్వతి దేవీ విగ్రహాన్ని ఘాట్ వద్ద ప్రతిష్ఠించారు.


# NOTIFICATION

NAME: **TMEDIA (Digital)**
If You Have Any Queries Please Fell Free To Visit Our Office Or Call Us:
Our Details:
Chairman: **Murali krishana Sangapati**
**Address:**
Main Office: House Number 5-5 -25, Musthafa Nagar, City:Khammam, State:Telangana Pincode: 507001, Country:India
Our Contact Number: +91 8919710365, 7382990365

**We Collect News Through Our Own Contributors.We Look At The Information Collected And Publish**
**It.website:epaper.tmedia.net.in, tmedia.net.in**
**Our Timings:Mon-Fri:10:00 am - 8:00 pm**
**Sat-Sun:10:00 am - 2:00 pm**
**Email:tmediakhammam@gmail.com**